నేటి దినపత్రిక
సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 2 | మార్చి | 2024 | పేజీలు : 10

## గుర్తిండి పోయేలా పనులు చేయాలి

అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలకు సహకారం అందిస్తా

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ, మాత్యులు, సీతక్క (ధనసరి అనసూయ)



8 లో

# కాళేశ్వరం కోసం పోరుబాటే



తెలంగాణ వర ప్రసాదినిపై కుట్రలను సాగనివ్వం

ముఖ్యమంత్రివి కుప్పిగంతులు

అన్నదాతకు అండగా నిలుద్దాం

పంటలను ఎండనివ్వొద్దు

కామధేనువు లాంటి కాళేశ్వరాన్ని కాపాడుకోవాలి

మూడు పిల్లర్లను సరిచేయండి

కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ సమాజానికి వివరిస్తాం

గోబెల్స్ ప్రచారాన్ని చెల్లనివ్వం

కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో మాజీ మంత్రి కేటీఆర్

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి, కాటారం మార్చి01 (మేజర్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకునేందుకు ఎన్ని త్యాగాలకైనా వెనకాడేది లేదని, రాబోయే రోజుల్లో పంటలు ఎండి పోకూడదంటే, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను సరి చేయకుండా కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. శుక్రవారం చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా రెండు బ్యారేజీలను ఈ సందర్భంగా అన్నారం బరాజ్ వద్ద శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మిగతా 2లో..





## నూటికి నూరు శాతం హామీలన్ని అమలు చేస్తాం

దేశానికి ఆదర్శంగా రాష్ట్రం నిలిచేలాగా పాలన

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తాం

అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 01, మేజర్ న్యూస్ : నూటికి నూరు శాతం అన్ని హామీలను అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అభయ హస్తం గ్యారంటీల అమలులో భాగంగా శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మిగతా 2లో..

### ఆరు గ్యారంటీలు అమలు చేసే దాకా

# వదిలి పెట్టబోం

కాళేశ్వరం పేరుతో దోచుకున్న కేసీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు

మోదీని మళ్లీ ప్రధానిని చేసుకుందాం

తెలంగాణ అప్పుల నుండి బయట పడాలంటే బిజేపి కే ఓటు వేయండి

మేడిగడ్డ సందర్శనకు వెళ్లితే పోలీసులతో అడ్డుకొని కొట్టించిన బీఆర్ఎస్‌కు అదే గతి పట్టింది

నాపై వంద కేసులు పెట్టారు

బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్



8 లో

# కాళేశ్వరం కోసం పోరుబాట

మొదటి పేజీ తరువాయి..

సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నాయకులు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని,కేసీఆర్ ఆదేశాల మేరకు వాస్తవాలు తెలియజేసేందుకు చలో మేడిగడ్డ పర్యటనకు వచ్చామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మేడిగడ్డ, అన్నారం బరాజ్ను సందర్శించాం. కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క సమగ్ర స్వరూపాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేస్తామని పేర్కొన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ బరాజ్ అన్నట్టు కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూడు బరాజ్లు, 15 రిజర్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 273 కిలోమీటర్ల టన్నెల్స్, 1500 కిలోమీటర్ల కెనాల్స్ కలిపితే కాళేశ్వరం అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లాభం జరగబోయే ఆయకట్టు రైతాంగానికి వాస్తవాలు చెప్పాల్సిన అసవరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. 1.6 కి.మీ. మేడిగడ్డ బరాజ్లో 83 పిల్లర్లు ఉన్నాయి. అందులో మూడు పిల్లర్లు వద్ద సమస్య వస్తే మొత్తం కాళేశ్వరం వృథా అయిందని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతాం.






మేడిగడ్డ బరాజ్కు మరమ్మతులు చేసి నీళ్లు విడుదల చేయాలి. బీఆర్ఎస్పీ బురద జల్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ పేర్కొన్నారు. 'కాలేశ్వరం ప్రాజెక్టు పైన జరుగుతున్న గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలకు వివరించేందుకే చలో మెడిగడ్డ కార్యక్రమాన్ని చేపట్టాం.నల్లగొండ సభలో కెసిఆర్ గారు చెప్పినట్టుగానే ఈరోజు వచ్చి ప్రజలకు కాంగ్రెస్ అసత్య ప్రచారాలను వివరిస్తున్నాం. కాలేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించే, అసలు నిజాలను ప్రజలకు చెప్పే క్రమంలో ఈరోజు పర్యటన మొదటి అడుగు మాత్రమే.దీని తర్వాత కాలేశ్వరం ప్రాజెక్టులో ఉన్న మిగిలిన అన్ని ప్రాజెక్టులను, రిజర్వాయర్లను, కెనాలను, టన్నెళ్ళను కాలువలను ప్రజలకు వివరించేందుకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తాం.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో... ఒక్క మేడిగడ్డలో.. మూడు పిల్లల్లో వచ్చిన సమస్యను పట్టుకొని లక్ష కోట్లు వృధా అన్న తీరుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక దుర్మార్గమైన ప్రచారం చేస్తుంది.ఈ దుర్మార్గమైన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రచారాన్ని తిప్పి కొడతాం. రాబోయే రోజుల్లో రైతన్నల పంటలు ఎండవద్దు అంటే కాలేశ్వరం ప్రాజెక్టు నీళ్ళే దిక్కు.మాతోపాటు వచ్చిన ఇంజనీరింగ్ నిపుణులు కూడా కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శిం చారు'అంటూ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు.









## నూటికి నూరు శాతం హామీలన్ని అమలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి..

19 డివిజన్ భగత్సింగ్ నగర్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , అధికారులతో కలిసి కొండా సురేఖ మహాలక్ష్మి పథకం గృహ జ్యోతి పథకాలను లాంఛనంగా ప్రారంభించి లబ్దిదారునికి 200 యూనిట్ల జీరో బిల్లును అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా మంత్రులతో కలిసి రాష్ట్ర స్థాయి లో మహాలక్ష్మి పథకం గృహ జ్యోతి పథకాలను ప్రారం భించుకోగా శుక్రవారం జిల్లా కేంద్రాలలో మంత్రులచే ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపాలనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని , మహాలక్ష్మి పథకం కింద సబ్సిడితో రూ. 500 సిలండర్ అందిస్తున్నామని చెప్పారు. గృహ జ్యోతి పథకం క్రింద వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మహాలక్ష్మి పథకం కింద లక్ష 50 వేల మందికి లబ్ది చేకూరుతున్నదని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వాళ్ల కే ఈ పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన పథకం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు హామీలైన 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేశామని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. నూటికి నూరు శాతం అన్ని హామీలను



అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిబద్దతతో ఉంద ని ఎట్టి పరిస్థితుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచేలాగా పాలన చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ డైరెక్టర్ మోహన్ దాస్, ఎస్ఈ మధుసూదన్ , జిల్లా పౌర సరఫరా, విద్యుత్ , రెవెన్యూ, పోలీస్ అధికారలు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలి - సిపిఎం




మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ పట్టణంలోని శుక్రవారంగుమ్ముడూరు శివారులో గల పెండింగ్ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన పేదలకు పంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే ముందు అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పితే పట్టణంలో 6000 మంది ప్రజలు అర్హులైన వారు దరఖాస్తులు పెట్టుకొని పది సంవత్సరాలు అవుతుంది. 200 పూర్తి చేశారని ఇంకా 150 ఇళ్లు నిర్మాణంలో ఉన్నవి కాంట్రాక్టర్ కు ప్రభుత్వం వైపు నుండి డబ్బులు రాక నిర్మాణం ఆగిపోయిందిని వెంటనే కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించి నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయాలని. అదే విధంగా ఇనుప రాడ్లు తుప్పు పడుతుంది ఇసుక కంకర వేస్ట్ అవుతుంది స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే ఇళ్లు నిర్మాణం చేపట్టి అర్హులైన పేద వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్, పట్టణ కమిటీ నాయకులు రావుల రాజు, తోటశీను, యమ గాని వెంకన్న, చిగురుపాటి రమేష్ ఎస్.కె బేగం, వంకుడొాతు రమాదేవి, బానోతు ప్రకాష్, బానోతు మోతిలాల్, మేకల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గార్ల, బయ్యారం సి,ఐని మర్యాదపూర్వకంగా కలిసిన,బహుజన సమాజ్ పార్టీ శ్రేణులు

### శాలువాతో సి,ఐని సన్మానించిన, ఇల్లందు బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న నాయక్

బయ్యారం మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో సాధారణ బదిలీలపై విచ్చేసిన గార్ల,బయ్యారం,సర్కిల్ ఇన్స్పెక్టర్ భూక్యా రవికుమార్ ని బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న నాయక్,మరియు పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. బదిలీపై విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గార్ల బయ్యారం, మండల ప్రజలకు అన్నివేళలా,అందుబాటులో ఉంటూ శాంతి,భద్రత చర్యలు చేకూర్చాలని,ఎలాంటి అవాంఛనీయా సంఘటనలకు ప్రజలను గురికానీయకుండా తగు చర్యలు తీసుకుంటూ, వారికి అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ,అధ్యక్షులు అజ్మీరా వెంకన్న నాయక్, మరియు గార్ల మండల అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మరియు బానోతు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు..

### పేదల ఇళ్ల స్థలాల కోసం

## సిపిఐ భూ పోరాటం



మహబూబాబాద్ టౌన్,మార్చి01, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వేల్పుల సత్యం కాలనీ పక్కకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ప్రభుత్వ భూమిలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో పేదలు భూ పోరాటం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి ప్రభుత్వ భూమిలో సిపిఐ జెండా నాటారు. ఈ సందర్భంగా ఇల్లు లేని నిరుపేదలను ఉద్దేశించి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ వేలాదిమంది మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని మోసం చేసిందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వంలో అక్రమంగా ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఇప్పటి నూతన ప్రభుత్వం పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు పంచి ఇళ్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, నర్రా శ్రావణ్, వెలుగు శ్రవణ్, మిర్యాల మల్లికార్జున్, రాగం మల్లయ్య, బోళ్ల భద్రయ్య, కోరసత్యం, ఆబోతు అశోక్ తదితరులు పాల్గొన్నారు



## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ .మార్చ్ 01. మేజర్ న్యూస్.( సూర్య) :తోరూర్ పట్టణం లోని ఆర్. అండ్. బి. గెస్ట్ హౌస్ లో (మదర్ వాలంటరీ) ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది.. శిబిరాన్ని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అను మాండ్ల .ఝాన్సీ రాజేందర్ రెడ్డి , ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్రూర్ .మాజీ సర్పంచ్ ,పెదగాని .సోమయ్య, తొర్రూర్ మండల .కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .మంచు .సంతోష్, తోరూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు .సోమా. రాజశేఖర్, సీనియర్ జర్నలిస్ట్ ,సదాశివ మరియు విక్రమ్. .కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్రెడ్డి, మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఆర్గనైజర్లు మేధావులు యువకులు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టి రక్త దానాలు చేస్తూ వారి వారి ఔన్నత్యాన్ని చాటి ఎన్నో ప్రాణాలను కాపాడిన వారు కావాలని రక్తదానం చేసిన ప్రాణదాతలను ప్రోత్సహించి ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## ఏఎన్ఎంలకు హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంపై అవగాహన శిక్షణ



మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి01, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ డివిజన్ పరిధిలోని 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు, ఐఎమ్ఏ హాల్లో, హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం పై మరియు హెల్త్ ఇండికేటర్స్ పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అంబరీష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతిరోజు చేసే కార్యక్రమాలను ఆన్లైన్లో పొందుపరచాలని ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గర్భిణీ స్త్రీల నమోదు బాలింత సంరక్షణ చర్యలు, హెచ్ఐవి కేసులను, టీబీ కేసులను, లెప్రసీ కేసులను, అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ కేసులను, జాతీయ కార్యక్రమాలను, హెచ్ఎంఎస్ పోర్టల్ లో ఎంట్రీ చేయాలని దీనికి గాను శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, డిపిఎమ్ఓ రవీందర్రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, డిపిఎం స్వప్న మాధురి, ఐ సిటిసి రమేష్,డీడియం సౌమిత్, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నిండు ప్రాణానికి రెండు చుక్కలు



నర్సింహుల పేట మార్చ్ 1. సూర్య మేజర్ న్యూస్. నిండు ప్రాణానికి రెండు చుక్కలు ఎం ఎల్ హెచ్ పి అన్వేష్. మండలంలోని వివిధ గ్రామాలలో మార్చి 3 ఆదివారం నుం డి మార్చ్ 5వ తారీఖు వరకు పలుసు పోలియో చుక్కలు వేస్తారని నరసింహుల పేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఇదే రోజు జన్మించిన పిల్లలనుండి ఐదు సంవత్సరాలు వరకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని గ్రామాలకు వచ్చిన వైద్య బృందానికి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ప్రసన్నకుమారి, కృష్ణవేణి, ఆశాలు వర్కర్ జ్యోతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ దంపతులు



కేసముద్రం,మార్చి 1, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య కూతురు వివాహనంతరము శుక్రవారం గ్రామంలో జరిగిన రిసెప్షన్ కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఉమ మురళి నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ సర్పంచ్ సారయ్య,అల్లం వెంకన్న,యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,పాలేపాక నాగరాజు,వెంకన్న, బాదావత్ సుమన్, బొడ విక్కి,హరి కృష్ణ,యశ్వంత్ గౌడ్,తండ వెంకన్న, రమేష్, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ములుగు మండల అధ్యక్షునిగా గాదం కుమార్



ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 1 (మేజర్ న్యూస్) : భారతీయ జనతా పార్టీ ములుగు మండల నూతన అధ్యక్షునిగా బిజెపి సీనియర్ నాయకుడు గాదం కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం నియామకపు ఉత్తర్వులు అందించారు. అనంతరం బలరాం మాట్లడుతూ గత కోన్ని సంవత్సరాలుగా భారతీ య జనతా పార్టీకి సేవలు అందిస్తూ ఒక చురుకైన కార్యకర్త పనిచేయడమే కాకుంగా 2017 నుండి 19 వరకు ములుగు మండల అధ్యక్షునిగా కుమార్ గతంలో పని చేశారన్నారు. సుదీర్ఘకాలంగా బిజెపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేసిన ఆయన ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ 11వ వార్డు సభ్యునిగా (గాదం మాధవి కుమార్) సైతం ప్రజలకు సేవలందించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లడుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమంలో నా వంతు పాత్రను నిర్వహిస్తూ చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొందినందున నాపై నమ్మకంతో మరో సారి ములుగు మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడితో పాటు పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్, జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లురి మహేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణకర్, జిల్లా ప్రచార కార్యదర్శి దొంతిరెడ్డి రవి రెడ్డి, జిల్లా నాయకులు అలె శోభన్, పెరబోయిన హేమాద్రి యాదవ్, గంగిశెట్టి రాజ్ కుమార్, రాయంచు నాగరాజు, బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు కత్తి హరీష్, భైకని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పెండింగ్ పనులను

# త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే

మహబూబాబాద్ టౌన్,మార్చి01, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో నూతన కూరగాయల మార్కెట్ ను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ శుక్రవారం సందర్శించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కూరగాయల మార్కెట్ లబ్ధిదారులకు త్వరగా అందచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు నష్టపోకుండా చూసుకునే బాధ్యత నాదేనన్ని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు మరియు ఎస్ఎఫ్ఐ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలల వసతి గృహాలను నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ నోముల రవీందర్ యాదవ్, డిఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, అజయ్ సారధి, సూర్ణపు సోమయ్య, కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, పోతురాజు రాజు, బోనగిరి గోపిరత్నం గంగాధర్, కోడి శ్రీనివాస్, ఏఈ సురేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేష్, నాయకులు, అధికారులు,



మార్కెట్ వ్యాపారులు తదితరులు ఉన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్.హెచ్.ఎం)లో

# ఉద్యోగావకాశాలు

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి01, మేజర్ న్యూస్ (సూర్య): కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య మిషన్ ( ఎన్.హెచ్.ఎం)లో ఉద్యోగావకాశాలు 2024 మార్చ్ 03 వ తేదీ నుండి 07 తేదీ వరకు వరకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డా.ఎ.అంబరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) కార్యక్రమాల నిర్వహణ లో భాగంగా జిల్లాకు అవసరమైన 09 వివిధ రకాల కార్యక్రమాలలో ఖాళీగా ఉన్న 37 పోస్టుల భర్తీకి మార్చి 07వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించను న్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా రిఫ్రిజిరేటర్ మెకానిక్ పోస్టు 01, ఎంఎల్హెచ్ఎస్ లు 10, స్టాఫ్ నర్స్ 12, క్వాలిటీ మేనేజర్ -01, ఫార్మసిస్ట్ 01, ఆర్.బిఎస్.కె మెడికల్ ఆఫీసర్లు -09, సపోర్టింగ్ స్టాఫ్ -01 (టీ - హబ్), ఫిజియథెరపిస్ట్ -01 మరియు, రేడియో గ్రాఫర్ ( పురుషులు) - 01 పోస్టులు ఉన్నాయన్నారు. వీటిని కాంట్రాక్ట్/ఔట్సోర్సింగ్ పద్ధతిపై భర్తీ చేస్తామని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అప్లికేషన్ ఫీజు ఓసి / సిడబ్ల్యూఎస్ -ఖ300/-, ఎస్సి/ఎస్టి/బిసీ/పిడబ్ల్యుడి -250/- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పేరు మీదుగా డిడిని తీసి జతపర్చాలని 07/03/2024 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మహబూబాబాద్ గారి కార్యాలయంలో సమర్పించాలని తెలియజేసారు. పూర్తి వివరాలకు https://Mahabubabad. telanga na .gov.in/ వెబ్సైట్ సందర్శించాలని కోరారు.




## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

## ఎంపీపీ సమ్మయ్య

కాటారం, మార్చి 01, మేజర్ సూర్య న్యూస్: అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు, శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల మూడో తేదీన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా మండల టాస్క్ ఫోర్స్ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడో తేదీన నిర్వహించనున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి డాక్టర్ మౌనిక మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలని, చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.4 ,5 తేదీల్లో కూడా మాపప్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. మండలంలో 35 బూతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖ ఉద్యోగు లందరూ పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మంతెన మౌనిక, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఎంఈఓ దేవా నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వీణా, అరుణ, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ

మహబూబాబాద్ టౌన్,మార్చి01, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ సంఘం పిలుపులో భాగంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేబర్ ఆఫీసులో శుక్రవారం జూనియర్ క్లర్క్ భరత్ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్. భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ జిల్లా కార్యదర్శి మంద శంకర్మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అమలు చేస్తున్న కార్మిక తిరోగమన విధానాన్ని వ్యతిరేకిస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేటర్లకు పెట్టుబడి దారులకు సంపన్న వర్గాలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని కార్మికవర్గం పక్షాన ప్రధాని లేడని కార్పొరేటర్ల పక్షాన ఉన్నాడని విమర్శించిడిమాండ్ చేశారు. ప్రస్తుతం భవన నిర్మాణంలో ప్రభుత్వం కడుతున్న ఒక శాతం సెస్సును రెండు శాతంగా పెంచాలని, 60సంవత్సరాలు పైబడిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలి, కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధుల రాష్ట్రస్థాయి సలహా బోర్డులో సభ్యులుగా నియమించారు, పాండిచ్చేరిలో ఇస్తున్న తరహాలో తెలంగాణ ప్రభుత్వం దసరా కానుకగా 3000 రూపాయలు ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఇవ్వాలిని, కార్మికుల అడ్డాల వద్ద మౌలిక వసతులు ప్రధానంగా షెల్టర్లు మంచినీటి సౌకర్యం కల్పించాలిని , ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మికుడికి 10 లక్షల రూపాయలు సహజ మరణం పొందితే కార్మికునికి



ఐదు లక్షల రూపాయలు పెండ్లి కానుక లక్షకు పెంచి ఇవ్వాలిని. పిల్లల చదువులకు స్కాలర్షిప్ ఇవ్వాలిని, తంబ్ ఇంప్రెషన్ ను తొలగించి పాత పద్ధతిలో భవన నిర్మాణ కార్మికులకు కార్డులు ఇవ్వాలి, భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి, నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భవన నిర్మాణ కార్మికులకు మొదటి స్థానం ప్రాధాన్యత ఇవ్వాలి, కారడ్స్ లేబర్ కార్డులు లైన్స్ వెంటనే ఇవ్వాలి కోరారు. ఈ కార్యక్రమంలో బోడ రవి, గులగట్టు శ్రీనివాస్, భామల శేఖర్ ,బొమ్మెర సురేష్, మహిమదు, భీమ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, మార్చి1, మేజర్ న్యూస్ :గ్రేటర్ వరంగల్ 61 వ డివిజన్ హన్మకొండ వడ్డేపల్లి 100 ఫీట్ రోడ్ లో లోటస్ అపార్ట్మెంట్ ఎదురుగా కోటి 50 లక్షల నిధులతో ఏర్పాటు చేస్తున్న డ్రైన్ అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శానుస్థాపన చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగ పర్యటించినప్పుడు డ్రైన్ లేక వరదల సమయంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నామని రాజేందర్ రెడ్డి కి స్థానికులు విన్నవించగా శాసన సభ్యునిగా ఎన్నిక కాగానే డ్రైన్ ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశారు. అందులో భాగంగా శుక్రవారం ప్రజలకు ఇచ్చిన నేడు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఏ హామీలు అయితే ఇచ్చిందో అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, యూత్ కాంగ్రెస్ నేషనల్ డెలిగేట్ సాగరిక రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి, మల్లి కార్పొరేటర్ ఏ. నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి సుధాకర్, అనుకోటి పున్నం, మల్లా రెడ్డి, కట్ల రఘుపాల్ రెడ్డి, మండల సమ్మయ్య, మొహమ్మద్ గౌస్పాషా అభినవ్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎస్ఐగా గూడ అరుణ్ బాధ్యతల స్వీకరణ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఎస్ఐగా గూడ అరుణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో జనగామ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా పనిచేసి బదిలీ పై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## ఎల్లాయగూడెంలో స్వయం పరిపాలన దినోత్సవం



చెన్నారావు పేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయగూడెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.పాఠశాల హెడ్ మాస్టర్ గా బోడ రాజేందర్, మండల విద్యాశాఖ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారిగా వేముల రాంచరణ్, పిఈటి గా బోడ తరుణ్ ,అటెండరుగా వేముల లక్మినారాయణ తదితరులు వ్యవరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు అంగోతు భద్రయ్య, ఉపాధ్యాయులు స్వామి కుమారస్వామి, యాకయ్య, రజిత, స్వర్ణలత, రమాదేవి, అనిత, పావని, మాజీ ఎస్ఎంసి చైర్మన్, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్ థెరిసా పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సైన్స్ ఎగ్జిబిట్ల ప్రదర్శనతో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ఎగ్జిబిట్ల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.మండలంలోని తిమ్మరాయిన్ పహాడ్ సెయింట్ థెరీసా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్య శౌరీలు, కరస్పాండెంట్ ప్రజలీనా ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్, వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల ఎగ్జిబిట్ లను తయారుచేసి ప్రదర్శిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ గురువు తుమ్మ యాగా రెడ్డి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యా ర్థులలో ఉత్సాహాన్ని సృజనాత్మకతను పెంపొందించిన వాళ్ళు అవుతారని ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులకు వాటి పై అవగాహన పెంపొందుతుందని అలాగే మేధస్సు పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

కేసముద్రం, మార్చి 1, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రం లోని రైతు వేదిక నందు శుక్రవారం స్వీప్( ఓటు హక్కు వినియోగం) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ జయశ్రీ, ఎంపీడీవో వివేక్ రామ్, డిపిఎం రాజు, అశోక్ పాల్, కేసముద్రం మండల ఏపిఎం రాజీర్, సీసీలు, గూడూరు మండల ఏపీఎం రవీందర్, సీసీ లు, వివోఏ లు, మండల సమాఖ్య కార్యదర్శి హసీన, కోశాధికారి ఉమ, డిఆర్డిఏ ఆఫీస్ నుండి డీపీఎం రాజు,ఏపిఎం బాబు పాల్గొన్నారు.దీంతోపాటు లక్పతి దీదీ కార్యక్రమం పై సైతం శిక్షణ నిర్వహించి మహిళా సంఘ సభ్యులను ఆర్థికంగా లక్షాధికారులను చేయుటకు,వారికున్న నైపుణ్యాలను గుర్తించి శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి,జీవనోపాది కల్పించి మహిళలను లక్షాధికారులను చేయాలని తెలిపారు.

## అంగన్వాడీ సెంటర్‌లో స్త్రీమంతం



మొగుళ్ళపల్లి మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పెద్దకోమటిపల్లి అంగన్వాడీ సెంటర్ లో అంగన్వాడీ టీచర్ ముత్యాల పుష్పలత ఆధ్వర్యంలో బొమ్మ సంధ్య అనే గర్భిణీ స్త్రీకి స్త్రీమంతం జరిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత హాజరయ్యారు. అనంతరం సూపర్వైజర్ రజిత మాట్లాడారు. ప్రభుత్వం తరపున అంగన్వాడీలలో స్త్రీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పర్లపల్లి సెక్టార్ అంగన్వాడీ టీచర్ల సమక్షంలో జరగడం ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి సెక్టార్ అంగన్వాడి టీచర్లు 16 మందితో పాటు బాలింతలు హాజరైనారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాక్ పోలింగ్



కాటారం, మార్చి 01,మేజర్ సూర్య న్యూస్: కాటారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహిం చారు. విద్యార్థులకు పోలింగ్ పై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాణి తెలిపారు విద్యార్థులే అభ్యర్థులుగా, పోలింగ్ సిబ్బందిగా, ఓటర్లుగా వ్యవహరించగా మండల విద్యాధికారి దేవా నాయక్ పరిశీ లించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణితో పాటు సీనియర్ ఉపాధ్యాయులు షకీల్ అహ్మద్ ఖాన్, పద్మజ, రజిత, సుజాత , కవిత , సుధాకర్ , పరంసింగ్, దివాకర్, సద్గుణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజమే లక్ష్యం

## మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి

మొగుళ్లపల్లి మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా మనమందరం పనిచేద్దామని మొగుళ్ళపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి అన్నారు. శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ యార సుజాత-సంజీవరెడ్డి అధ్యక్షతన మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో టాస్క్ ఫోర్స్ మండల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పోరండ్ల నాగరాణి మాట్లాడారు. మండలంలో 3341 మంది పిల్లలు 5 సంవత్సరంల వాళ్లు ఉన్నారని, వారందరికీ పోలియో చుక్కలు వేయడానికి మార్చి 3న 28 బూతులు మండల వ్యాప్తంగా నాలుగు





కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా 4,5 తేదీలలో ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పోలియో చుక్కలు వేసుకోని పిల్లలను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ సునీత, ఎంఈఓ ప్రభాకర్, పల్లె దావకాన వైద్యాధికారులు డాక్టర్ సంధ్య, డాక్టర్ రాణి, డాక్టర్ యాస్మిని, డాక్టర్ సరళ, డాక్టర్ విద్యాసాగర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా ఖాజా మొహియొద్దీన్



చిట్యాల, మార్చి 1 మేజర్ న్యూస్: మండలం నూతన తహశీల్దార్ గా మహమ్మద్ ఖాజా మొహియొద్దీన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల పది రోజుల క్రితం విధులు నిర్వ హించిన ప్రహ్లాద్ బదిలీపై మహాదేవపూర్ మండలానికి వెళ్లారు. అతని స్థానంలో ఏటూరు నాగారం లో విధులు నిర్వహిస్తున్న ఖాజా మొహియొద్దీన్ ను చిట్యాల తహశీల్దార్ గా జిల్లా కలెక్టర్ నియమించారు. మండల తహశీల్దార్ గా ఖాజా మొహియొద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ కు డిప్యూటీ తహశీల్దార్ శివతేజ, ఏఎస్ వో సాయి కిరణ్, సీనియర్ అసిస్టెంట్ సాయి జయంత్, జూనియర్ అసిస్టెంట్లు శశి, ప్రేమ్, దేవేందర్, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతించారు.

## జర్నలిస్టు సుధాకర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



చిట్యాల, మార్చి 1 మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన జిల్లా జనంసాక్షి స్టాఫ్ రిపోర్టర్ తడుక సుధాకర్ ను అతని సోదరులైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తడుక కుమార్ తడుక తిరుపతి లను శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. చల్లగరిగ గ్రామానికి చెందిన తడుక భూమయ్య ఇటీవల నారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూమయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భూమయ్య మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనపురం సింగిల్ విండో చైర్మన్ కన్నబోయిన కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల రాజిరెడ్డి, బండి రాజు, మోర్తెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



హనుమకొండ టౌన్, మార్చి1, మేజర్ న్యూస్ : హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి ఎగ్జిబిషన్లో కలియ తిరుగుతూ వస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదువేల సొంత మగ్గాలతో నేసిన పట్టు చీరలను సరికొత్త స్టాక్ తో నేరుగా వినియోగదారులకు అందించడం అభినందనీయమన్నారు. ఎగ్జిబిషన్ మేనేజర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ బయట షాప్ లో కంటే 20 శాతం తక్కువకే సొంతమగ్గాలపై నేసిన పట్టు చీరలను అందిస్తున్నామని నగరంలోని హరిత కాకతీయ హోటల్లో శుక్రవారం, శనివారం, ఆదివారము మూడు రోజులపాటు ప్రజలకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని అతి తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులను నగరవాసులు పొందే అవకాశం కల్పిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ, ఎంపిడిఓకు ఘన సన్మానం



శాయంపేట, మార్చి 01, సూర్య న్యూస్ : శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రంజిత్ రావును శుక్రవారం మాజీ సర్పంచ్ కందగట్ల రవి , ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్లు మర్యాద పూర్వకంగా కలిసి చేనేత వస్త్రాలతో సత్కరించారు. అదేవిధంగాకొత్తగా విధుల్లో చేరిన ఎంపిడిఓ ఫణిచంద్ర ను కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి గజ్జి ఐలయ్య , పిఏసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్ , నాయ కులు బాసాని లక్ష్మీనారాయణ , బూర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల ఎల్ఓసి మంజూరు



కాటారం , మార్చి01,మేజర్ సూర్య న్యూస్ : కాటారం మండలా శంకరంపల్లి గ్రామానికి చెందిన ఉరకొండ ప్రశాంత్ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల పదివేల ఎల్ ఓ సీ ఇప్పించారు. కాటారం మండలం శంకరంపల్లి గ్రామానికి చెందిన ఉరకొండ ప్రశాంత్ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. సహాయం కొరకు కుటుంబ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకుపోగా వెంటనే సీఎంఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 2లక్షల 10వేల రూపాయల ఎల్ ఓ సీ మంజూరు చేయించారు. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందచేశారు.

## పాలకుర్తి సోమన్న జాతర చరిత్రలో నిలువాలి

**ఈ సారి మహా అద్భుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలి**

**అధికారులందరూ అప్రమతంగా ఉండాలి**

**సోమన్న జాతర గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



పాలకుర్తి,మార్చి01 (మేజర్ న్యూస్ సూర్య ):పాలకుర్తి చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో మహాశివరాత్రి జాతర జరగాలని, అధికారులు అందరూ అందుబాటులో ఉండి ఏర్పాట్లు చూసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిసూచించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సోమన్న జాతర గోడ ప్రతులను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి సోమన్న జాతర మహా అద్భుతంగా జరగాలని, భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అంతకు ముందు భక్తుల దృశ్య జాతర ఏర్పాట్లను ఆలయ అధికారులతో పరిశీలించి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మి ప్రసన్న, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో ప్రజా పాలన సేవ కేంద్రాలు

## జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 01, మేజర్ న్యూస్: త్వరలో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీ, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. అన్ని పని దినాల్లో ఉదయం 10.30 నుంచి 5 గంటల వరకు కేంద్రాలు కొనసాగుతాయని వివరించారు. ఆయా కేంద్రాల్లో ఒక అధికారి, ఆపరేటర్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కల్పించాలని ఆదేశించారు.అలాగే జిల్లాలోని ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లోకి పోలీసులు అనుమతించిన తరువాతే అధికారులు, సిబ్బంది లోపలికి వెళ్లాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని స్పష్టం చేశారు. అంతకుముందురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లతో మాట్లాడారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు, ప్రజాపాలన దరఖాస్తుల పై వివరాలు సేకరించారు. ఈ నెలలో మొత్తం పరీక్షలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కొందరి దరఖాస్తులలో సమాచారం, జిరాక్స్ కాపీలు లేవని, వాటిని త్వరలో ప్రారంభించనున్న ప్రజా పాలన సేవ కేంద్రాల్లో మళ్లీ ఇవ్వవచ్చని, అలాగే నూతన దరఖాస్తులు చేసుకోవచ్చని సీఎస్ స్పష్టం చేశారు. ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయనున్న ప్రజా పాలన సేవ కేంద్రాల్లో నూతన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు.ఆయా కేంద్రాల్లో ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ దానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలని తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద



పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఇంటర్, పదో తరగతి పరీక్షల పై సమీక్షించారు. ఈ నెల మొత్తం పరీక్షలు కొనసాగుతాయని వివరించారు. ఒక నిమిషం ఆలస్యంగా విద్యార్థులు వస్తే సరైన కారణం ఉంటే అనుమతించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రతీ ఒక్కరినీ తనిఖీ చేసి లోపలికి పంపాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల దాకా ఎవరినీ బయటికి పంపవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సెల్ ఫోన్లు అనుమతించాలని సీఎస్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఆర్డిఓ పిడి మొగులప్ప, డీఐఈఓ శ్రీనివాస్, డీ ఈఓ రాము డీపీఓ రంగాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.







## నాలుగో తరగతి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ అర్బన్, మార్చి 1 ,మేజర్ న్యూస్: జనగామ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగులు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, నాలుగో తరగతి ఉద్యోగుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో టి. శ్రీధర్ అధ్యక్షుడు, కార్యదర్శి మీసాల భాస్కర్, కోశాధికారి యు. శేఖర్, దామోదర్ నారాయణ సుధాకర్ జ్యోతి సునీత కనకతార పద్మ రేణుక ఉదయ్ కుమార్ కృష్ణ బిక్షపతి యాకూబ్ పాషా పాల్గొన్నారు.

## మండల సంఘం అధ్యక్షునిగా భానోత్ శీను



తొర్రూర్ మార్చ్ 01 మేజర్ న్యూస్( సూర్య.): తొర్రూర్ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం కమిటీ శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకోవడం జరిగినది. పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ మండల అధ్యక్షునిగా భానోత్ .శ్రీను,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ప్రధాన కార్యదర్శిగా తాండాల.. ఆంజనేయులు, కోశాధికారి గా. పిట్టల .శేఖర్, అసోసియేట్, అధ్యక్షులుగా. జే.ఎస్ .శ్రావణి, జి .నగేష్ ,ఉపాధ్యక్షునిగా కే. ప్రభు ,సంయుక్త కార్యదర్శి,గా సుమన్ ,మీడియా కో.ఆర్డినేటర్లుగా, జి .రాజు, పి. కార్తీక్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ.సీ .మెంబర్లుగా ,చిత్రాంజలి, నీరజ ,శోభ, ఉపేందర్, ముక్తేశ్వర్, షరీఫ్ ,ఉష ,మాధవి, అరుణ్, కుమార్ ,నియమితులయ్యారు. అనంతరం నూతన కమిటీ ప్రతినిధులతో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.డీవో .సిలార్ సాహెబ్, ను మర్యాదపూర్వకంగా కలిశారు .వారికి ఎం.పీ.డీవో. గారు శుభాకాంక్షలు తెలిపి కమిటీ సభ్యుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని అన్నారు.. నియామకానికి సహకరించిన నాయకులకు భానోత్. శీను ., కృతజ్ఞతలు తెలిపారు.

# మోడీతోనే దేశ అభివృద్ధి



### కేటీఆర్ మేనేజ్మెంట్ కోట..
### రేవంత్ రెడ్డి పేమెంట్ కోట
### కాంగ్రెస్ రాజకీయాల కోసం
### ప్రజల మధ్య చిచ్చు పెడుతుంది
### అవినీతి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ
### 50 ఏళ్లలో కాంగ్రెస్ చేయని
### అభివృద్ధి మోడీ చేసి చూపించారు

హనుమకొండ టౌన్, మార్చ్ 1, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి కేటీఆర్ ది మేనేజ్ మెంట్ కోటా, సీఎం రేవంత్ రెడ్డి పేమెంట్ కోటాలో రాజకీయం చేస్తున్నారని ఆర్మూరు బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం హనుమకొండలోని ములుగు రోడ్డు నుండి కాజీపేట చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యలో హనుమకొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అవినీతికి కేరఫ్ గా కాంగ్రెస్ పార్టీ ఉంటే..అభివృద్ధికి నిలయం బీజేపీ ప్రభుత్వం అని పేర్కొన్నారు. 3 వ సారి మోడీని ప్రధాని కాకపోతే మూడో ప్రపంచ యుద్ధం జరిగే ప్రమాదం పొంచి ఉన్నదని జ్యోష్యం చెప్పారు. కాంగ్రెస్ ఉచిత పథకాలతో ప్రజలను బిచ్చగాళ్ళను చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజలను గందరగోళం సృష్టిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాల కోసం ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రెచ్చగొడుతుందని అన్నారు. 50 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధి దేశంలో మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చేయించి చూపించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే హిందువుల వ్యతిరేకి, హిందువులను ఊచకోత కోయించిందన్నారు. భారతదేశంలో ఉన్న ప్రజలందరూ సమానమే ఈ గడ్డపై పుట్టిన అందరూ కులమతాలకతీతంగా బతకాలి కానీ కాంగ్రెస్ పార్టీ కుట్ర కుతంత్రాలతో ప్రజలను ఇబ్బందుల గురిచేస్తుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అయోధ్యలో రామ మందిరం నిర్మించి మోడీ చరిత్రలో నిలిచిపోయారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేసే దాకా

# వదిలి పెట్టబోం



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 01, మేజర్ న్యూస్: ఆరు గ్యారంటీలు అమలు చేసే దాక వదిలి పెట్టే ప్రసక్తే లేదని బిజేపి జాతీయ ప్రధాన కార్య దర్శి, ఎంపి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం కమలా పూర్ ప్రజా హిత యాత్రలో బండి సంజయ్ పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన హామి మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలు కోసం పోరాడు తున్న బిజేపి కావాలా ? ఒకరి పై ఒకరు అవినీతి అరోపణలు చేసుకుంటూ హామీల అమలు చే యకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలు కావాలా ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. ఒక నాడు మేడి గడ్డ





సందర్శన కు వెళ్లితే పోలీసులతో అడ్డుకుని కొట్టించిన బీఆర్ఎస్ నేతలకు ఇయాళ అదే గతి పట్టిందని పేర్కొన్నారు. అయోధ్య రామ మందిరాన్ని నిర్మించి ఐదు శతాబ్దాల చిరకాల వాంఛను నెరవేర్చిన నరేంద్ర మోదీని మళ్లీ ప్రధానిగా చేద్దామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ప్రజా సమస్య లపై కోట్లాడిన పార్టీ బిజేపి అన్నారు. నా పై వంద కేసులు పెట్టారు, రెండు సార్లు జైలుకు పంపిన భయ పడలేదని చెప్పారు. బీజేపి కార్యకర్తల పై కేసులు పెట్టినా బెదరలేదని తెలిపారు. ఢీలీల్లో మోదీ ప్రభుత్వం పైసలు పంపితే తెలంగాణ లో నాటి ప్రభుత్వం దారి మళ్లీంచింద న్నారు. కేంద్రంలో రామ రాజ్యం నడుస్తోందని , తెలంగాణ లో 10 ఏళ్ల పాటు రాక్షస రాజ్యం నడిచిందన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని తెలిపారు. 10 ఏళ్లలో బీఆర్ ఎస్ కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని , కాంగ్రెస్ కూడా ఇప్పటికి ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదని చెప్పారు. గ్యాస్ కనెక్షన్ మహిళల పేరిట ఉంటేనే రూ. 500 లకు సిలిండర్ ఇస్తామంటూ మెలిక పెట్టి 50 లక్షల కుటుంబాలకు సబ్సిడీ ఎగ్గొడుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలు పై కాంగ్రెస్ పెట్టిన గడువు మరో 20 రోజులే ఉందన్నారు.త్వరలోనే ఎన్నికల కోడ్ వస్తుందని అందరికి తెలుసన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేలోగా 6 గ్యారంటీలను అమలు చేసి తీరాల్సిందేనన్నారు. కాళేశ్వరంతో పేరుతో దోచుకున్న కేసీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు కేసీఆర్ కుటుంబ ఆస్తులను ఎందుకు స్వాధీన పర్చుకోవడం లేదన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసేలా పోరాటం చేయడమే బిజేపి విధానమన్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ హామీలు అమలు కాకుండా డ్రామాలాడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ కావాలా, 6 గ్యారంటీల అమలు కోసం నిజాయితీగా కొట్లాడుతున్న బిజేపి కావాలా ప్రజలు ఆలోచించాలన్నారు. తెలంగాణ అప్పుల నుండి బయట పడాలంటే రాబోయే ఎన్నికల్లో బిజేపికే ఓటేయాలన్నారు. మోదీని మళ్లీ ప్రధానిని చేసుకుందామని తెలంగాణకు అధిక నిధులు తెచ్చుకుందామని తెలిపారు. కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# మాపై ప్రభుత్వం కక్ష కట్టింది



### కావాలనే మేడిగడ్డను రాద్ధాంతం చేస్తున్నారు

### ప్రాజెక్టులను పునరుద్ధరించే బాధ్యత ప్రభుత్వం పై ఉంది

### బిఆర్ఎస్‌పై కోపాన్ని రైతులపై చూపొద్దు

### మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్: కేటీఆర్

కాటారం, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య :మాపై ప్రభుత్వం కక్ష కట్టిందని కావాలనే మేడిగడ్డను రాద్ధాంతం చేస్తున్నారని ప్రాజెక్టులను పునరుద్ధరించే బాధ్యత ప్రభుత్వం పై ఉందనిబి ఆర్ ఎస్ పై కోపాన్ని రైతులపై చూపొద్దని మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం డిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీ మంత్రుల తో పాటు మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రైతులపై రాష్ట్ర ప్రభుత్వం పగ పట్టవద్దని, పగ కోపం ఉంటే రాజకీయంగా తీర్చుకుంటే ఇబ్బంది లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ చిన్న సమస్యను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూపిస్తుందన్నారు. మొత్తం ప్రాజెక్టు రూ. లక్ష కోట్ల వృధా చేశారంటు దుష్ప్రచారం చేయడం సరి కాదన్నారు.మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బ్యారేజ్ లో50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదని. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయని కేటీఆర్ గుర్తు చేశారు నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్లు వచ్చాయని. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్లను తాము రాజకీయం చేయలేదని. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నామని అన్నారు. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.బ్యారేజ్ వద్దకు బారి సంఖ్యలో టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేరుకున్నారు. బ్యారేజ్ వద్ద గేట్లను మూసివేసి, బిఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టిఆర్ఎస్ నేతలు గేట్లను తోసుకుంటూ ముందుకు వెళ్లారు.మేడిగడ్డలో కుంగిన పిల్లర్లను నేతలు పరిశీలించారు. మేడిగడ్డ పరిశీలనకు కేటీఆర్, హరీశ్రావు, కడియం శ్రీహరి, ప్రశాంత్ రెడ్డి, దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, పుట్ట మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



## గుర్తిండి పోయేలా పనులు చేయాలి

కొత్తగూడ, మార్చి ,01 (మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి చేపడుతున్న పనులు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ అధికారులను కోరారు.శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లాలోని మారుమూల ప్రాంతం ములుగు నియోజక వర్గంలో ఉన్న కొత్తగూడ, గంగారం మండలాల అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ మండల జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో త్రాగునీరు విద్య వైద్యం గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమం గ్రామీణ అభివృద్ధి విద్యుత్తు వంటి పలు శాఖల అధికారులతో పనితీరును సమగ్రంగా సమీక్షించారుతొలుత త్రాగునీరు పై సమీక్షిస్తూ... కొత్తగూడ, గంగారం మండలాలలో తీవ్రమైన నీటి కొరత ఉంటుందన్నారు.ప్రస్తుతం మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతున్నదని వేసవిలో త్రాగునీటి కొరతను ఎదుర్కొనేందుకు గ్రామాలలో ప్రత్యామ్నాయ వనరులకు అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. విద్య పై సమీక్షిస్తూ మ్యాథ్స్ సైన్సు సబ్జెక్టులలో విద్యార్థులకు పట్టు సాధించేలా శిక్షణ ఇప్పించాలన్నారు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు.వైద్యంపై సమీక్షిస్తూ సి సెక్షన్స్ తగ్గించేందుకు వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని గర్భిణీ స్త్రీలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలను,చేపట్టాలన్నారు. గిరిజన సంక్షేపం పై మాట్లాడుతూ విద్యార్థులకు సరిపోయే టాయిలెట్స్ నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ పంతీరుపై సమీక్షించారు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నర్సరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలియజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి హామీ పనులు విస్తృత పరచాలని గ్రామపంచాయతీ భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు గిరి వికాస పథకంతో లబ్ధిదారులు అభివృద్ధి చెందేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.విద్యుత్ శాఖ పనితీరును సమీక్షిస్తూ...లో వోల్టేజి సమస్య పరిష్కారానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ డి ఓ పురుషోత్తం డిప్యూటీ సీఈవో నర్మద మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి విద్యుత్ శాఖ అధికారి నరేష్ పంచాయతీరాజ్ ఈ ఈ సురేష్ ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య పంచాయతీ అధికారి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ సైనికులను కంటికి రెప్పాలా కాపాడుకుంటాం

### కార్యకర్తలు ఏ మాత్రం అధైర్యపడొద్దు

### కొందరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు

### న్యా యస్థానాలు, మానవ హక్కుల సంఘాలను ఆశ్రయిస్తాం

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



పరకాల, మార్చి 01, సూర్య న్యూస్: గులాబీ సైనికులను కంటికి రెప్పాలా కాపాడుకుం టామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం చలో మేడి గడ్డ కు వెళ్లుతున్న కేటీఆర్ మార్గ మధ్యలో అగ్రం పాడ్‌లో జై తెలంగాణ అన్నందుకు పోలీసులు తీవ్రంగా కొట్టిన ఘటనలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మా ట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై పోలీసులు ఇంద దారుణంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపి అంబర్ కిషోర్ ఝూ తో ఫోన్‌లో మాట్లాడారు. కొంత మంది పోలీసులు అత్యుత్సాహం ప్రద ర్శిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని తప్పు బట్టారు. కార్యకర్తలను పోలీస్ స్టేషన్ల కు పిలిపించి వేదిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని , పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఉద్యమంలో ఇలాంటి ఎన్నో అటు పోట్ల ను ఎదు ర్కొని నిలబడ్డ పార్టీ మనదని గుర్తు చేశారు. న్యాయస్థానాలతో మా నవ హక్కుల సంఘాలను ఆశ్రయించి వారి పై చర్య లు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయ కులు పాల్గొన్నారు.





# మేడిగడ్డ పర్యటన కాదు పాప ప్రక్షాళన యాత్ర

### గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి రెడ్డి



పరకాల, మార్చి01, సూర్య న్యూస్: మేడిగడ్డ పర్యటన కాదు కేసీఆర్ పాప ప్రక్షాళన యాత్ర అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ లక్ష్మి సాయి కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆస్తులను కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేకుండా నిర్మిస్తే అవి ఈరోజు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కేటీఆర్ ఈరోజు మేడిగడ్డ పర్యటనకు వెళ్తున్నాడని అది టిఆర్ఎస్ పాప ప్రక్షాళన యాత్రగా పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మాయ మాటలతో అధికారంలోకి వచ్చి టీఆర్ఎస్ చేసిన అబండాలను ఎన్నో ఎత్తిచూపి ఇప్పుడు అధికారం రావడంతోనే వాటిని మర్చిపోయిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందాలతో ఒకరిని ఒకరు కాపాడుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ కనుమరుగవుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపేందుకు ప్రజాసంకల్పయాత్ర చేస్తున్నామని ప్రజలందరూ ప్రజాసంకల్పయాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని, 17 పార్లమెంట్ స్థానాలను బిజెపి గెలుచుకుంటుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఇతర పార్టీల నుండి బిజెపిలో చేరేందుకు నాయకులు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. మోడీని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశ ఔన్నత్యాన్ని కాపాడుతారని అన్నారు. ధర్మారావు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో బిజెపికి బ్రహ్మరథం పడుతూ జై మోడీ అంటూ స్వాగతం పలికారని రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్లమెంట్ అత్యధిక సీట్లు గెలుపొందలాని దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా గెలిసి దేశాన్ని అగ్రస్థానానికి తీసుక వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళిప్రసాద రావు ,యాత్ర ప్రముఖు చాడ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీదర్ ,కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ,డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జు సత్యనారాయణ రావు ,రాష్ట్ర నాయకులు దేవునూరి మేగణాత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్ ,కొండి జితేందర్ రెడ్డి , ఉపా ధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ ,కార్యదర్శి ఎర్రం రామన్న ,ఆసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్ ,మాదరపు రతన్ , బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్ ,పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ,జంగిలి నాగరాజ్ ,ఎరుసడ్ల సదానందం ,గోగుల రాజిరెడ్డి ,పుట్ట రవీందర్, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ,కుక్కల విజయ్ ,కౌన్సిలర్ కొలనుపాక బద్రయా, బెజ్జేంకి పూర్ణచారీ ,మార్త రాజబద్రయా చిటురి అశోక్ సిరంగీ సతీష్ కుమార్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకులకు ధైర్యం చెప్పిన కేటీఆర్

### ఏ పార్టీ అధికారంలో ఉన్న, అధికారులు చట్టం న్యాయానికి లోబడి పని చేయాలి

### మాజీ మంత్రి , బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆత్మకూర్ మార్చి 01,( సూర్య న్యూస్): చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ ను ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు ఎన్ఎస్ఆర్ హోటల్ వద్ద మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బి ఆర్ ఎస్ నాయకులతో మాట్లాడుతూ ఇటీవల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలపై పోలీసులు అవలంబించిన వైఖరి ని ఖండించారు. ఈ నేపథ్యంలో వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా కు చరవాణి లో మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులకు జరిగిన ఉదాంతంపై పోలీస్ అధికారులను వెనుకేసుకొనిరావడం సరికాదన్నారు. ఏ పార్టీ ప్రభుత్వం ఉన్న పోలీసులు చట్టం న్యాయానికి లోబడి పని చేయాలని సూచించారు. ఈ





అంశంపై మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ఎవరు అధైర్య పడవద్దని అండగా బిఆర్ఎస్ పార్టీ వెన్నంటి ఉంటుందని ధైర్యాన్ని నూరి పోస్తు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, దామెర వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఆత్మకూర్ మండల వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, రేగుల కిషోర్, ఎండి అంకుస్, బొల్లోజు కుమారస్వామి, మండల పార్టీ నాయకులు ఎంపీటీసీ గండు రామకృష్ణ, కాంతల కేశవరెడ్డి, కాంతాల రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం పరామర్శ




టేకుమట్ల మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన బొల్లి కొండ మల్లయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు దాసారపు సదానందం ఆధ్వర్యంలో మృతుడి కుమారుడు సహచర ఫోటోగ్రాఫర్ బొల్లికొండ వెంకటేష్ ను కలిసి ఆర్థిక సహాయ అందజేసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బొల్లికొండ మల్లయ్య పెద్దకర్మ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు దాసారపు సదానందం ఆధ్వర్యంలో మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సదానందం మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అందరం ఒక కుటుంబ సభ్యుల కలిసి మెలిసి ఉంటున్నామని, ఫోటోగ్రాఫర్స్ కి ఎవరికి ఏ సమస్య ఉన్న అందరం సమిష్టిగా పాలుపంచుకుని సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తామని,వెంకటేష్ కుటుంబానికి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శినిమ్మల దేవేందర్, గౌరవ అధ్యక్షులు బండ రఘు, ఉపాధ్యక్షులు తిప్పిరెడ్డి గణేష్ రెడ్డి, ఆలే నాగేందర్, అంబరగొండ బుచ్చన్న, సోమిడి లింగమూర్తి, కుమార్, ఆకునూరు సతీష్, దాసారపు రవి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా ఉత్తీర్ణత సాధించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### 10వ తరగతి పరీక్షలకు హాజరైయే విద్యార్థులతో జూమ్ సమావేశం నిర్వహించిన కలెక్టర్

జనగామ అర్బన్, మార్చి 01, మేజర్ న్యూస్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళిక ప్రకారం చదివి రాష్ట్ర స్థాయిలో పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి పాఠశాల ప్రణాళికాయుతంగా కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం 10 వ తరగతి పరీక్షలకు హాజరైయే విద్యార్థులతో కలెక్టర్ జూమ్ సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్న జూమ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవడం ప్రణాళిక , ప్రిపరేషన్ , ప్రజెంటేషన్ ప్రాక్టీస్ అనే అంశాల ప్రాతిపదికగా చదివినప్పుడు 100 శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందన్నారు. మంచి ఆరోగ్యము, మంచి నిద్ర , మంచి ఆహారము ప్రణాళికతో కూడిన చదువు నాలుగు అంశాలను ప్రాతిపదికగా







పదవ తరగతి విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక ను రూపొందించుకొని అందరు ఉత్తీర్ణులయ్యేలా శిక్షణ ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులను , ప్రిన్సిపల్ లను కోరారు. జిల్లా విద్యా శాఖ అధికారి రాము మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ స్లిప్ టెస్టు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రతిభను మదింపు చేసుకొని ఉత్తమ ఫలితాల సాధన కు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు భయం లేకుండా పరీక్షలు రాసే విధానాలతో మెలకువలను గురించి నరసింహమూర్తి విషయన్నిపులు, మనో విజ్ఞానం , వివిధ విషయాలకు సంబంధించిన విషయ నిపుణులు ఆయా సబ్జెక్టులతో పరీక్షల నిర్వహణ కు ఉత్తమ ఫలితాల సాధనకు కావలసిన మెలకువలను వివరంగా తెలిపారు. నిమ్మ వాసుదేవ రెడ్డి, గణితంలో శామ్యూల్, అనంద్ అంగ్లంలో విషయం నిపుణులుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఈ మీటింగ్ ద్వారా పరీక్షలు అంటే భయం పోయిందని అన్ని సబ్జెక్టులతో ఎలా ప్రిపేర్ కావాలో, పరీక్షలు ఎలా రాయలో విషయ నిపుణులు చక్కగా వివరించారని ప్రతిస్పందించారు. కార్యక్రమానికి సమన్వయకులుగా డిసిఈబి కార్యదర్శి చంద్రభాను, సక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఏసిజిఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.